# ముగిసిన కరుణగిరి మహోత్సవాలు



5

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
సోమవారం 03 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఇంచు భూమిని ఆక్రమించినట్లు నిరూపించే

# దమ్ముందా..?

- రాజకీయ సన్యాసానికి సిద్ధం
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా సవాల్
- రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం
- జిల్లా మంత్రులను బదనాం చేసేందుకు తప్పడు ప్రచారం
- దొంగే దొంగ అన్నట్లు, మతి భ్రమించి మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నేతలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రమణ గుట్టలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు 57 డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ముస్తఫా మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నేతలకు సవాల్ చేశారు. కొద్ది మంది అరాచక శక్తులు మిగతా 2లో..

## ఘనంగా ముగిసిన అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ క్రీడా పోటీలు

- షటిల్ పోటీల్లో విజేతలుగా పృథ్వి, శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్, రవి
- టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన నాగేందర్ రావు, సి వి పి చౌదరి
- షటిల్ టోర్నమెంట్ లో అలరించిన ఆ నలుగురు యువకులు
- వచ్చే ఏడాది మరింత ఘనంగా నిర్వహించుకుందాం..
- అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు

4



## శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

- పదేళ్లుగా మూఢనమ్మకాలు పెరిగాయి
- వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు పని చేయాలి
- జెవివి ఆవిర్భావ దినోత్సవ సదస్సులో కెఎల్ కాంతారావు

2



## జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలి: తుమ్మల

- సంఘాన్ని రాజకీయ చట్రంలోకి లాగొద్దు... సత్యవాణి
- ఆదర్శంగా పనిచేయాలి: తాతా మధు



5

## ఘనంగా హాస్టల్ డే వేడుకలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరం లోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) నందు ఆదివారం హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారిని నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు హాస్టళ్ళ ద్వారా అనేక సదుపాయాలు ఇస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలు లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. హాస్టల్ డే వేడుకను ఘనంగా నిర్వహించిన హాస్టల్ సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఇన్చార్జి ఎస్ డబ్ల్యూ ఓ అబ్దుల్ రావుఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు,ఉద్యోగ సంఘం నాయకులు, మన్మధరావు, సుధాకర్,వసతి గృహ సంక్షేమ అధికారిణి జి.వరలక్ష్మి , టీ.స్టాలిన్, మల్లారెడ్డి, వసతి గృహ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డా. శీలం పాపారావు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ ఎదుట చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు శీలం పాపారావుతో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా కుమారుడు చైతన్య సాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దదల రఘు, చింతల వెంకన్న, అందెల సాయి, పత్తికొండ శ్రీను, ఆవుల ఉపేందర్, మంగ, చైతన్య, సాయి, ధనలక్ష్మి, రఘుపతి, సైదన్న రావు, ఎం.కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచు భూమిని ఆక్రమించినట్లు నిరూపించే

# దమ్ముందా..?

(మొదటిపేజీ తరువాయి..)

తమ పై పని కట్టుకోని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరాధారణ ఆరోపణలు చేసే వారు మేము, ఇంచు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమవు తామని సవాల్ విసిరారు.జిల్లా మంత్రులను బదనం చేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్టు మతి భ్రమించి బిఆర్ఎస్ నేత చేస్తున్నా ప్రచారమే దీనికి నిదర్శనమని



ఆయన అభివర్ణించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో రమణగుట్టను తారా స్థాయిలో కబ్జాలు చేసి నిరుపేద ప్రజలను బెదరిస్తూ, భయభ్రాంతులకు గురిచేసి ,కబ్జా లు అక్రమాలకు తెరలేపి కటకటాల పాలైన సంగతి నగర ప్రజలకు తెలుసు అన్నారు. కాంగ్రెస్ పై తమపై తప్పుడు ప్రచారం చేస్తూ అభియోగాలు మోపితే రానున్న రోజులలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హితవు పలికారు.

# శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

- **పదేళ్లుగా మూఢనమ్మకాలు పెరిగాయి**
- **వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు పని చేయాలి**
- **జెవివి ఆవిర్భావ దినోత్సవ సదస్సులో కెఎల్ కాంతారావు**




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సమాజంలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగేందుకు జెవివి కార్యకర్తలు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెఎల్కాంతారావు పేర్కొన్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాల వల్ల మనిషిలో అభద్రతా భావంపెరిగిందని, దీంతో మూఢనమ్మకాల వైపు పయనిస్తున్నాడని అన్నారు. అందుకేమూఢనమ్మకాల నిర్మూలనకు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్లో సదస్సు జరిగింది. జిల్లా అధ్యక్షులు వి.మోహన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కెఎల్ కాంతారావు మాట్లాడుతూ పదేళ్లుగా మతోన్మాద శక్తులు మూఢనమ్మకా లను పెంచుతున్నాయన్నారు. సాక్షాత్తూ పాలకులే వీటిని పెంచే పనిలో ఉండడం విచారకరమన్నారు. చెప్పింది రుజువు చేసేది సైన్స్ మాత్రమేనన్నారు. మనిషి మనుగడకు, అభివృద్ధికి సైన్స్ దోహదం చేస్తుందన్నారు. ప్రశ్నించే తత్వాన్ని సైన్స్ నేర్పు తుందన్నారు. అందుకే అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు జెవివి చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. రానున్న రోజుల్లో జెవివి పాత్ర పెరిగిందని, కొత్త కార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో జనవిజ్ఞానవేదిక చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 1990లో అకడమిక్ కమిటీ ఏర్పడిన తర్వాత నిర్వహించిన స్తంభాద్రి బాలమేళా కార్యక్రమం అందరినీ ఆలోచిం



పచేసిందన్నారు. 1994లో ఢిల్లీలో జరిగిన నేషనల్ బాల మేళాలో జిల్లా నుండి ముగ్గురు పాల్గొన్నారని, ఇదొక చారిత్రక కార్యక్రమమని అన్నారు. మన బడి కార్యక్రమం ద్వారా బడికి వెళ్లని వారు, బడిని మానేసిన వారికి రాత్రి పూట బడులు నిర్వహించి 400 మంది విద్యార్థులను ఏడో తరగతి కామన్ పరీక్షలు రాసేలా చేశామన్నారు. సంచారక్ ప్రయోగశాల కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో నాలుగన్నరేళ్లుగా నిర్వహించామన్నారు. జూలూ రుపాడు మండలంలో సంచార గ్రంథాలయాన్ని రెండేళ్ల పాటు నిర్వహించామ న్నారు. ఇంకా అక్షరాస్యతా ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమ ంలో జెవివి చురుకుగా పాల్గొందన్నారు. జెవివి కార్యక్రమాలు తెలుసుకున్న నాటి గవర్నర్ కృష్ణకాంత్ ఖమ్మం వచ్చినప్పుడు నాయకులను పిలిపించుకుని మాట్లాడారని, ఇదెంతో గౌర వాన్ని తెచ్చిందని అన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చామన్నారు. దాశరథి జయంతోత్స వాలను ఘనంగా నిర్వహించామని,ఈ సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటుచేసి వచ్చిన కవితలతో సంకలనం తీసుకొచ్చామన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే నినాదంతో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీవపరి ణామ సిద్ధాం తంపై సెమినార్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల కోసం చెకుముకి పత్రికను నిర్వహిస్తున్నామని, ప్రతి ఏటా బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే ందుకు చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నా మని అన్నారు. జెవివి పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కట్టా సత్యప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం పెరిగేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తొలుత జెవివి మొదటి కన్వీనర్ వాసిరెడ్డి మల్లిఖార్జున్ రావు జెండావిష్కరణ గావించారు. అనంతరం ప్రారంభమైన సభ వంజాకు లక్ష్మీనారాయణ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభలో జెవివి నాయకులు ప్రతాప్, పోత్తూరి సీతారామారావు,దేవేంద్ర, మధు తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈ సభలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, మచ్చా సూర్యనారాయణ, వంజాకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివన్నారాయణ, సమత కన్వీనర్ కె.రాములమ్మ, జెవివి ప్రారంభ సభ్యులు ఝాన్సీ కుమారి,జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా మహోత్సవాలు







- **కరుణగిరి మహోత్సవాలకు పోటెత్తిన బక్తులు..**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వేలాదిగా వస్తున్న భక్తులు ప్రార్థనలు చేయుచున్న సువార్త ప్రచారకులు ఫాథర్ బిన్నీ. అనేకమందికి స్వస్థత ప్రార్ధనలు చేసినారు, స్తుతి ఆరాధన చేసినారు, ఇంకా పాపములో ఉండటం కంటే పాపము నుండి బయటికి రావాలని బోధించినారు. అన్ని సమస్యలకు, అనారోగ్యాలకు, పేదరికానికి సమస్త రుగ్మ తలకు కారణం పాపజీవితము అని , ఏసుప్రభు రక్తము ద్వారా పాపములు కడుగుకొని మంచి నడవడిక, మంచి జీవితం, పుణ్య, జీవితము జీవించాలి వాక్యముల ద్వారా తెలపరిచినారు. విస్తృత ఏర్పాట్లు చేసిన యాత్ర మహోత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బిషప్ శ్రీశ్రీ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇంకా డైరెక్టర్ ఫాదర్‌లు మాథ్యూ రాజు, వికార్ జనరల్, శౌరీ, సురేపల్లి ఐజాక్, జోర్స్నిస్, విజయ్, తదితర ఫాదర్లు, సిస్టర్లు, వివిధ కమిటీల సభ్యులు. పాల్గొన్నారు. వివిధ కమిటీలకు ఇన్చార్జిలుగా ఫాథర్లు సిస్టర్లు, బ్రదర్లు, సంఘ పెద్దలు, వందలాది వలంటీర్లుపనిచేయుచున్నారు. ప్రాంగణంలో భక్తి ఫోటోలు జపమాలలో బైబిల్ అందజేశారు.

**అభివృద్ధిలో కరుణగిరి టాప్...పూర్వ బిషప్ మైపన్ పాల్**

కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల సందర్భంగా పూర్వపు బిషప్ మైపన్ పాల్ ప్రార్ధన నిర్వహించినారు, కరుణగిరి నిర్మాణంలో తమ పూర్తి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి ఎంతో అభివృద్ధి పరిచి అనేక విద్యాసంస్థలు, బ్లైండ్ స్కూలు, ఇంగ్లీష్ మీడియం స్కూల్, హాస్పటల్ తదితర ఏర్పాట్లులో వారి ప్రత్యేకత ఉన్నది. ప్రజల అభివృద్ధి కావాలని, దేవుని శక్తి బలము, పొందుకోవాలి. అని ప్రార్ధించినారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత బిషప్ శ్రీశ్రీ సగిలి ప్రకాశ్ ఫాదర్ లు, డైరెక్టర్, మత్యూ, వికార్ జనరల్ శౌరీ , జార్జిస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ప్రార్ధన అనంతరము లిమైపన్ పాల్ గారిని, డైరెక్టర్ మాథ్యూ రాజు, లైటి సంగ పెద్దలు ,యం. ప్రసాద్,%ఎ%. ప్రసాద్, నాగరాజు, సుదర్శన్, సన్మానం చేసినారు. అనంతరం కరుణామయిని రథయాత్ర కరుణగిరి ప్రాంగణ ంలో ఊరేగిం చినారు. భక్తులు పూజలు, కీర్తనలు పాడినారు, యాత్ర కనుల విందుగా కొనసాగినది.


## మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయాలి

- **మిర్చి క్వింటాను రూ.25 వేలకు కొనాలి.. సీపీఐ(ఎం) డిమాండ్**
- **మిర్చి కల్లాలలో రైతులను కలిసిన సీపీఐ(ఎం) నాయకులు**
- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం**



**రఘునాథపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్న మిర్చి రైతులను ఆదుకునేందుకు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాఫెడ్, మార్క్ఫెడ్ ద్వారా క్వింటాలు 25 వేలకు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం డిమాండ్ చేశారు. రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో మిర్చి పంట కల్లాలను సీపీఐ(ఎం) నాయకులు ఆదివారం ఉదయం సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు సీపీఐ(ఎం) నాయకులతో మాట్లాడుతూ... తమకు గిట్టుబాటు ధరలు రావడం లేదని గత ఏడాది కన్నా ఈ ఏడాది ధరలు సగానికి సగం పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది గరిష్టంగా క్వింటాలకు 20 వేలు లభించగా ఈ ఏడాది గరిష్టంగా రూ.13 వేల 5 వందలు మాత్రమే వస్తుందన్నారు. ఎకరాకు 2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టామని తెగుళ్ల వల్ల దిగుబడులు తగ్గాయని క్వింటాలు ధర 25 వేలకు తగ్గితే తమకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే నాఫెడ్, మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధైర్యంగా వుండాలని అందరం కలసి పోరాటం చేద్దామని వారు రైతులకు తెలియజేశారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం 3 వ తేదీన జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రైతులంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, రఘునాధపాలెం మండల కమిటీ సభ్యులు పటాన్ రహీం ఖాన్,నల్లమోతు నాగయ్య, కనగంటి తిరపయ్య, గుగులోత్ కుమార్, బానోత్ నాగేశ్వరరావు, కూచిపూడి నరేష్, షేక్ అబ్దుల్, హరి నాయక్, చింతగుర్తి గ్రామ సర్పంచ్ మెంటెం రామారావు, మాజీ సొసైటీ సభ్యులు తాతా వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు యశస్వి-ప్రకృతిలకు తన ఆశీస్సులు అందజేశారు. ప్రముఖ విద్యావేత్త మల్క కొమరయ్య-పల్లవిల కుమారుడు యశస్వి పెళ్లి అనిరుధ్-గాయిత్రిల చిన్న కూతురు ప్రకృతితో ఆదివారం హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు రౌతు కనకయ్య, రమేష్,అనుచరుడు వివేక్ పటేల్ లతో కలిసి నూతన వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు. నూతన వధూవరుల తల్లితండ్రులు కొమరయ్య-పల్లవి, అనిరుధ్-గాయిత్రి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు కుమారుడు శివ ప్రీతమ్ తదితరులు ఉన్నారు.

## ఉప రాష్ట్రపతికి ఎంపీ వద్దిరాజుస్వాగతం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో ఆదివారం మధ్యాహ్నం ఘన స్వాగతం పలికారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు గాను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తన ధర్మపత్ని డాక్టర్ సుధేష్ ధనఖర్ తో కలిసి ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి వారికి హృదయపూర్వక స్వాగతం చెప్పారు.

## కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ కరాటేలో అడుగుపెట్టి 50ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లెజెండరీ కప్ 2025 పేరుతో ఆదివారం రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు బాలబాలికలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ ప్రకాష్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నరేందర్, గణేష్, సంపత్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్ర, ప్రకాష్, సుమన్ లను గజమాల, శాలువాలతో సత్కరించారు, జ్ఞాపికలను అందజేశారు. కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన, విజేతలైన వారికి ఎంపీ వద్దిరాజు, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ప్రకాష్ లు బహుమతులు ప్రదానం చేశారు.

# సీపీఎం సానుభూతిపరాలు సత్యవతి మృతి



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**
మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరాలు ఎరబోయిన సత్యవతి (54) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. సత్యవతి మృతదేహాన్ని సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి సందర్శించి సత్యవతి మృతదేహంపై ఎర్ర జండా కత్తి నివాళులర్పించారు.వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. మృతురాలికి భర్త వెంకన్న, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు రాము డివైఎఫ్ఐ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. సత్యవతి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్, పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, యామిని ఉపేందర్, వట్టి కోట నరేష్, గుడిపోయిన నారాయణ, ఆవునూరు వెంకన్న, నువ్వుల నాగేశ్వరరావు, మల్లయ్య, అరవింద్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు చావ రవి**



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**
గత రెండున్నర సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. ఆదివారం మధిర వచ్చిన సందర్భంగా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో చావ రవి మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలీ, అనుమోలు కోటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జివి నాగమల్లేశ్వరరావు, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ.వీరయ్య, సీనియర్ నాయకులు ఎన్ వీరబాబు, టి ఆంజనేయులు ఆర్ లక్ష్మణరావు మీరాఖాన్ సాంబయ్య ఆశీర్వాదం, శ్రీనివాస్, అజయ్ కుమార్%ొా%మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, కార్యదర్శులు జీబిఎంఎస్ రాణి, వి.కొండలరావు, ఎండి రఫీ, షేక్ జానీమియా, ఎ.రాంబాబు, డి.మహేంద్ర కుమార్, పి.రాజేష్. సంధ్యా లక్ష్మి,యస్.శైలజ, బి.రాణి, షేక్ హసీనాబేగం, ఇర్రి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ క్రీడా పోటీలు



- షటిల్ పోటీల్లో విజేతలుగా పృథ్వి, శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్, రవి
- టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన నాగేందర్ రావు, సి వి పి చౌదరి
- షటిల్ టోర్నమెంట్ లో అలరించిన ఆ నలుగురు యువకులు
- వచ్చే ఏడాది మరింత ఘనంగా నిర్వహించుకుందాం..
- అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న అగ్రి ఇన్‌పుట్ డీలర్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ క్రీడలు ఆదివారం ఘనంగా ముగిశాయి. తొలి రోజున క్రికెట్ పోటీలు నిర్వహించగా, చివరి రోజు న ఆదివారం ఖమ్మం భద్రాది జిల్లాలకు చెందిన షటిల్ క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో రెండు విభాగాల్లో విజేతలుగా పూనుకొల్లు పృథ్వి, శ్రీనివాస్ రెడ్డి జోడి మరో విభాగంలో గౌతమ్, రవి టైటిల్ గెలుచుకున్నారు. వారికి అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు పుల్లఖండం నాగేంద్రరావు సి వి పి చౌదరి బహుమతులు అందజేశారు. విజేతలకు నగదు బహుమతితో పాటు మొమెంటో అంద చేశారు. ఈ సందర్భం గా నాగేందర్రావు, సి వి పి చౌదరి మాట్లాడు తూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి సారిగా నిర్వహించిన అసోసియేషన్ క్రీడలకు అంచనాలకు మించి స్పందన వచ్చిందని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తుమ్మల యుగంధర్, మేయర్ నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఏడిఏ,



తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చేయడాది మరింత ఘనంగా నిర్వహించుకుం దామని వారు తెలిపారు. అనంతరం షటిల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతితో పాటు మెడల్స్ మొమెంటో అందజేశారు.

**అగ్రి ఇన్‌పుట్ షటిల్ పోటీల్లో అలరించిన ఆ నలుగురు**

అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయిస్





అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న క్రికెట్, షటిల్ పోటీల్లో రెండు జిల్లాల వ్యాప్తంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం క్రికెట్ పోటీలు విజయవం తంగా నిర్వహించగా రెండవ రోజు షటిల్ పోటీలను నిర్వహించారు.

కాగా ఆదివారం షటిల్ పోటీలలో 24 జట్లు పాల్గొనగా ప్రధానంగా రెండు జట్లకు చెందిన నలుగురు యువకులు టోర్నమెంట్ లో ఆకట్టుకున్నారు. రెండు కుటుంబాలకు చెందిన నలుగురు యువకులు షటిల్ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు. వారిలో వైరా మండలం అష్టగుర్తి గ్రామానికి చెందిన చిత్తారు అశోక్, ఉమామహేశ్వరరావు అనే సోదరులు ఒక జట్టుగా, తిరుమలాయపాలెం మండలం దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి అనే సోదరులు షటిల్ పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిం చడం చాలా సంతోషంగా ఉందన్నారు. అగ్రి





ఇన్‌పుట్ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుల్లఖండం నాగేందర్ రావు, జిల్లా కార్యదర్శి సివిపి చౌదరి, టోర్నమెంట్ డైరెక్టర్ పృథ్వి, యూనియన్ జిల్లా బాధ్యులు గోళ్ల మురళీకృష్ణ, అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు డివిఎస్ శర్మ, భద్రాద్రి జిల్లా యూనియన్ బాధ్యులు బత్తుల రమేష్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ బాధ్యులు మహేందర్ రెడ్డి, సీడ్స్ అసోసియేషన్ బాధ్యులు గంట కృష్ణ, రామరాజు, నల్లమోతు ప్రభాకర్, తాళ్లూరి జగన్, టోర్నమెం ట్ అఫీషియల్స్ గా ఎడ్లపల్లి సంతోష్, గట్టు అఖిల్, అంపైర్లుగా గూగులోత్ ఇంద్ర, చరణ్, శ్రీరామ్, తదితరులు వ్యవహరించారు.

# నాగరిక వికాస్ కేంద్రం ప్రారంభించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**
జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నాగరిక వికాస్ కేంద్రం ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జమాతే ఇస్లామి హింద్



రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఈ కేంద్రంలో ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ... జమాతే ఇస్లామీ హింద్ ప్రారంభించిన నాగరికత వికాస కేంద్రం చాలా గొప్ప కార్య క్రమం, దీనివల్ల చాలామంది పేద ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక జమాఅతె ఇస్లామీ హింద్ చేపట్టే అనేగా సంక్షేమ కార్యక్రమా లను తమ ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ సహాయ, సహకారాలు ఉంటాయని తెలి పా రు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ ముజీబ్.అబ్దుల్ రాపె, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్, రఫీ, నాసర్, గఫ్ఫార్, యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.

# ముగిసిన కరుణగిరి మహోత్సవాలు







**ఖమ్మం బ్రహ్మ, కెరటం న్యూస్**

కరుణగిరి. ఆధ్యాత్మిక శోభలతో అంగ రంగ రంగ వైభవంగా ముగిసిన కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాలు. తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన వేలాదిమంది భక్తులు. ఆదివారం కిటకిటలాడిన కరుణగిరి చుట్టుపక్కల ప్రాంతాలు. ఖమ్మం బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ ను కంట్రోల్ చేసిన పోలీసులు సిబ్బంది. ఉదయం 9 గంటలకు ప్రార్ధన యోధులు ఫాదర్ బెన్నీ గారి ఉపవాస ప్రార్ధన మరియు దివ్య సప్రసాద మందస ఆరాధన. ప్రార్ధనలు ఈనాటి ప్రత్యేక ఆహ్వానితులు కర్నూలు పీఠాధిపతులు బిషప్ శ్రీశ్రీశ్రీ గోరంట్ల జర్నీస్ గారు. ఖమ్మం పీఠానికి చెందిన పలువురు గురువులు సమిష్టి దివ్య ప్రార్ధన బలి పూజ కొరివి థామస్ ఆధ్వర్యంలో ప్రత్యేక గాయక బృందం వారి ఆధ్వర్యంలో గీతాలు ఆలాపన. అనంతరం కోలాట పోటీలు ప్రధమ ద్వితీయ ద్వితీయ కన్సోలేషన్ బహుమతులు అందజేత. 10 వేలు 5000 వై లు, 3000 అందజేత. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ వివిధ చిత్రపటాలు బైబిల్ సూక్తులు ప్రార్ధనలు కీర్తనలు వేద ప్రధాన నుంచి విరివిగా పాల్గొన్న భక్తులు.

**భక్తుల ఏర్పాటుకు 32 కమిటీల విశేష కృషి.**

నూతన వరవడిని సృష్టించిన నూతన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ గారు. వీరికి సహకరించిన వికార్ జనరల్ శౌరీ , ప్రొక్రాటర్. ఐజక్, డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ రాజు, ఛాన్సలర్ జర్నీస్. సిస్టర్లు, ఫాదర్లు , సంగ పెద్దలు, ఉపదేశీయులు వేద అధిపతులు, వివిధ సంస్థల అధిపతులు.ప్రత్యక్ష ప్రసారాన్ని అందజేసిన హైదరాబాద్ దివ్యవాణి , యావే మరియా ఛానల్, సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా ,మీడియా, పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు హాజరు. సహకరించిన ప్రతి ఒక్కరికి కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాల నిర్వహణ కమిటీ. పేరుపేరునా ధన్యవాదాలు తెలిపింది.

# జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలి: తుమ్మల

- **సంఘాన్ని రాజకీయ చట్రంలోకి లాగొద్దు... సత్యవాణి**
- **ఆదర్శంగా పనిచేయాలి... తాతా మధు**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ కమ్మ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ ఆదివారం స్వర్ణ భారతి కల్యాణ మండపం లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం నుంచి ఖమ్మంలో కమ్మ సంఘం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అనేక మంది ప్రముఖులు తమ స్వంత ఖర్చు తో ఈ సంఘనికి సమాజంలో మంచి పేరు తీసుకు వచ్చారాన్నారు. సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గొట్టిపాటి సత్యవాణి మాట్లాడుతూ కమ్మ వారు శాతాబ్దాలుగా ఎంతో మందికి, ఎన్నో రంగాలలో ఆదర్శంగా ఉన్నారాన్నారు. సంఘన్ని రాజకీయ చట్రంలో భీగించవద్దన్నారు. ఒకరిద్దరి తో సంఘం ముందుకు వెళ్ళదని, అందరూ కలిసి పనిచేయాలన్నారు. పిల్లలకు చరిత్ర చెప్పాలని, కుటుంబ పూర్వీకుల గురించి తెలియ చేయాలని, తద్వారా కుటుంబ బంధాలను మరింత పటిష్ట పరచ్చాలనారు. మహిళలను గౌరవించడం భారతీయ చరిత్ర లో ఉందని, దానిని విస్మరిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంల్ సి తాతా మధు మాట్లాడుతూ ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. సేవా కార్యక్రమంల ద్వారా దేశంలోనే సంఘానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, టీజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డిసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, సంఘ అధ్యక్షులు కొల్లు రఘు, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరావు, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ నాయకులు పునుకొల్లు రాంబ్రహ్మం, మండదపు సుధాకర్, నున్నా మాధవారావు, ఎన్నికల అధికారులు నవీన్ చైతన్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుచరుని ఇంటికి అమాత్యుడు

- **పంతంగి వెంకటేశ్వర్లు ఇంట ఆధ్యాత్మిక కార్యక్రమం**
- **ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు ఇంటికి సీనియర్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వెళ్లి వారింట జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. బోనకల్ మండలం మోటమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమ ంలో తుమ్మల నాగేశ్వరరావు పాల్గొనడం తో పరువు ముఖ్య నేతలు ఈ సందర్భంగా తుమ్మలను కలుసుకునేందుకు పంతంగి ఇంటికి తరలివచ్చారు. ఈ సందర్భంగా తన అనుచరులలో ప్రత్యేక గుర్తింపు కలిగిన పంతంగి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారితో కలిసి మంత్రి తుమ్మల ముచ్చటించారు. ఈ సందర్భంగా పంతంగి వెంకటేశ్వర్లు ఇంట్లో ఏర్పాటు చేసిన వివిధ దేవుళ్ళ చిత్రపటాలను మంత్రి తుమ్మల ఆరాధించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మలకు పంతంగి వెంకటేశ్వర్లు కుటుంబం తమ కృతజ్ఞతలు తెలిపింది.

## కార్యకర్తకు కొండంత అండ కేసీఆర్

**రూ.10 లక్షల చెక్కు అందజేత**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఖమ్మం టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, అలాగే సోషల్ మీడియా వేదికగా "కేసీఆర్ సందేశ్" పేరిట పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకుపోతున్న డోకుపర్తి సుబ్బారావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ అధినేత కేసీఆర్ గారు, అతన్ని ఎర్రవెల్లి నివాసానికి ఆహ్వానించి, ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 లక్షల చెక్కును సుబ్బారావుకు స్వయంగా అందజేశారు. తనను ఆపదలో ఆదుకున్న పార్టీ అధినేతకు సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ నూతన ఎస్ఈని కలిసిన టీజీయూఈ ఈ యు, సిఐటీ యు నాయకులు

**ఖమ్మం టౌన్,కెరటం న్యూస్**



ఖమ్మం సూపరిండెంట్ ఇంజనీర్ గా శ్రీనివాసా చారి గారి నియమకం, ప్రస్తుత ఎస్ ఈ సురేందర్ ప్రమోషన్ పై వరంగల్ వెళ్లిన కారణంగా, శ్రీనివాసా చారి నియమితులైనారు పదవి బాధ్యతలు స్వీకరించినారు. వీరిని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ప్రసాద్ .జిల్లా కార్యదర్శి ,కామినేని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి .సీతయ్య ఆర్టిజన్ నాయకులు కృష్ణారావు కలిసి అభినందనలు తెలియజేసినారు. వీరితోపాటు పలువురు యూనియన్ నాయకులు వివిధ సంఘాల నాయకులు అధికారులు సంప్రదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.